SE – 064

# I Semester B.Sc./B.Sc.(FAD)/(IDD)/BCA Examination, January/February 2026
## (SEP 2024-25)
## TELUGU
## Telugu Language – I

LIBRARY Acc. No. ........ Date ........ Rural First Grade College, Chandapura, Anekal Tq. BANGALORE

Time : 3 Hours  Max. Marks : 80

***Instruction** : **All** questions are **compulsory**.*

I. ఈ క్రింది ప్రశ్నలకు **సరియైన** సమాధానాలను రాయండి. **(10×1=10)**

1) ఆంధ్రశబ్ద చింతామణి ఏ రకమైన గ్రంథము ?

A) కావ్యము B) శతకము C) దండకము D) వ్యాకరణ గ్రంథము

2) 'ఆంధ్రమహాభారతం'లో విరాట పర్వం నుండి స్వర్గారోహణ పర్వం వరకు వ్రాసింది ఎవరు ?

A) నన్నయ B) తిక్కన C) ఎఱ్ఱన D) సోమన

3) 'కాశీఖండ మయః పిండమ్' అనే వ్యాప్తి తెలుగు 'కాశీఖండం'ను బట్టి వచ్చింది అన్నది ?

A) చాగంటి శేషయ్య B) బండారు తిమ్మయ్య

C) పింగళి లక్ష్మీకాంతం D) నిడుదవోలు వెంకటరావు

4) 'పర్వము' అనగా అర్థం ఏమిటి ?

A) చెఱకు గణుపు B) పండుగ C) రెండు D) ఏదీ కాదు

5) 'పదకవితా పితామహుడు' ఎవరు ?

A) అన్నమయ్య B) క్షేత్రయ్య C) త్యాగయ్య D) సారంగపాణి

6) క్షేత్రయ్య జన్మస్థలం ?

A) తిరువాయూరు B) కార్వేటి C) మొవ్వ D) ఏదీ కాదు

7) సారంగపాణి ఏ సంస్థానము నందు నివశించాడు ?

A) కార్వేటి B) గద్వాల C) నూజివీడు D) చల్లపల్లి

8) తిక్కన బిరుదులు పేర్కొనండి.

A) ఆదికవి/శబ్దశాసనుడు B) కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు

C) శంభుదాసుడు D) ఏదీ కాదు

P.T.O.

9) వాఙ్మయము, జగన్నాటకము ఏ సంధి తెలుపండి ?

A) సవర్ణదీర్ఘ సంధి B) గుణ సంధి

C) వృద్ధి సంధి D) యణాదేశ సంధి

10) శత్రుభయం, చోరబాధ ఏ సమాసములు ?

A) సప్తమీ B) ద్వంద్వ C) షష్ఠి D) బహువ్రీహి

II. ఈ క్రింది వాటిలో **ఒక** దానికి భావం వ్రాయండి. **(1×10=10)**

1) నుతజల పూరితంబులగు నూతులు నూటికి కంటె సూనృత
వ్రత యొక బావి మేలు మఱి బావులు నూటి కంటె నొక్కస
త్క్రతు వదిమేలు తత్క్రతు శతంబున కంటె సుతుండు మేలు త
త్సుత శతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడఁగన్.

2) అరుణ గభస్తిబింబ ముదయాద్రి పయిం బొడతేర గిన్నెలోఁ
బెరుఁగును వంటకంబు వడపిందియలుం గుడువంగఁబెట్టుని
ర్భర కరుణా ధురీణయగు ప్రాణము ప్రాణము తల్లియున్నదే
హర హర ! ఎవ్వరింక గడుపారసి పెట్టెద రీప్సితాన్నముల్.

III. ఈ క్రింది వాటిలో **నాల్గింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. **(4×5=20)**

1) బాలార్క తేజుఁడగునీ.
2) సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ.
3) కుపుత్రత్వంబుకంటె నపుత్రత్వంబు మేలు.
4) విన్నపాలు వినవలె వింత వింతలు.
5) మువ్వగోపాలా–ముచ్చట లేలా.
6) 'కోపము జేసే నరనాథుకొలువు గొలిచే దొకరోత'.

IV. ఈ క్రింది వానిలో **నాలుగు** లఘు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. **(4×5=20)**

1) నన్నయ కవి పరిచయం చేయండి.
2) శ్రీకృష్ణుని 'హితోక్తి' "సారపు ధర్మమున్ విమల సత్యముఁ ......" అనే పద్యం ద్వారా విశ్లేషించండి.
3) గుణ నిధి కథ సారాంశాన్ని క్లుప్తంగా పరిచయం చేయండి.
4) 'పద కవితా పితామహుడు' అన్నమయ్య విశ్లేషించండి.
5) త్రిక సంధిని సోదాహరణంగా వివరించండి.
6) క్షేత్రయ్యను గురించి వ్రాయండి.

V. ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** వ్యాసరూప సమాధానాలు వ్రాయండి. **(2×10=20)**

1) 'శకుంతలోపాఖ్యానం' ఇతివృత్తాన్ని వివరించండి.
2) తిక్కన నాటకీయతను విమర్శనాత్మకంగా వ్రాయండి.
3) సంకీర్తన, పదాలు, వీటిని గురించి చర్చించండి.
4) తత్పురుష సమాసముల గురించి వివరించండి.